బీసీల ఐక్యతను చాటుతాం

చేవెళ్ల గడ్డపై కాసాని గెలుపును ఎవరూ ఆపలేరంటున్న బీసీ సంఘాల నేతలు

చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయమని బీసీ సంఘాలు స్పష్టం చేస్తున్నాయి. ఎవరెన్ని కుట్రలు చేసినా.. కాసాని గెలుపును ఎవరూ ఆపలేరని నేతలు తేల్చి చెబుతున్నారు. బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని బడుగు, బలహీనవర్గాలు ఈ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోవని వారు పేర్కొంటున్నారు. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న నేతల నోళ్లకు తాళం వేస్తామని హెచ్చరిస్తున్నారు. పార్టీలకతీతంగా కాసాని గెలుపునకు కృషి చేసేలా ప్రతి బీసీ ఓటరును చైతన్యపరుస్తామని చెబుతున్నారు. ఎంతోకాలంగా బీసీల ఐక్యతకు ఎనలేని కృషి చేస్తున్న ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు బీసీలంతా మద్దతుగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేస్తున్నారు. అటువంటి వ్యక్తిని గెలిపించుకుంటే బీసీలోని అన్ని కులాలకు సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. చేవెళ్ల గడ్డపై బీసీల ఐక్యతను చాటుదామని పిలుపునిస్తున్నారు. **- రంగారెడ్డి, మే 1(నమస్తే తెలంగాణ)**

బీసీ నేతను గెలిపించుకుందాం

పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే బీసీల సమస్యల కోసం పోరాటం చేస్తారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీలను పట్టించుకోవడంలేదు. బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. చేవెళ్ల గడ్డపై కాసానికి ఇచ్చిన అవకాశాన్ని బీసీలందరూ వినియోగించుకుని భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దాం. **- బండారి దేవేందర్‌యాదవ్, సోలీపేట్(షాబాద్)**

బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

లోక్‌సభ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు ద్వారా కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి. బీఆర్ఎస్ తరపున పోటీలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉన్నది. అలాంటి బీసీ నాయకుడు చేవెళ్లకు ఎంపీగా గెలిస్తే బాగుంటుందని కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా కాసానికి అవకాశం కల్పించారు. **- మంగలి సత్యం, బీసీ నాయకుడు, షాబాద్**

కాసానిని గెలిపించుకుంటాం

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీ అభ్యర్థిని గెలుపించుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుంది. గతంలో బీసీలు ఏకమై ఇతర వర్గాల నాయకులను నమ్మి గెలిపించుకుంటే ద్రోహం చేశారు. అలా జరుగకుండా ఉండాలంటే బీసీ నాయకుడినే ఎన్నుకోవాలి. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీ నాయకుడికి వచ్చిన చేవెళ్ల ఎంపీ అవకాశాన్ని వదులుకోవద్దు. **- చాకలి లక్ష్మయ్య, ధారూరు**

బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

బీసీ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. కాసాని విజయం సాధించేందుకు రాజకీయాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. గతంలో అన్ని రాజకీయ పార్టీలు మన ఓట్లను రాజకీయంగా వాడుకునేవారు. ఇప్పుడు మనకు అవకాశం వచ్చింది. **- బాబయ్య, అంపల్లి, ధారూరు మండలం**

బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుందాం

బీసీలను ఎన్నో ఏండ్ల నుంచి అన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయి. తక్కువ జనాభా కలిగిన కులాలు రాజ్యాధికారం చేపడుతున్నాయి. బీసీ నాయకులు రాజకీయాల్లో ఎదగలేకపోతున్నారు. బీసీలకు అవకాశం ఇవ్వకుండా అవమానపరుస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం తప్పదు. కాసానికి ఎంపీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ సముచితస్థానం కల్పించింది. **- చాకలి రాములు, పెద్దేముల్**

బీసీల సత్తా చూపిద్దాం

కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి బీసీల ఐక్యతను చాటుతాం. వచ్చిన అవకాశాన్ని బడుగు వర్గాల ప్రజలు వదులుకోరాదు. ప్రజా సేవ కోసం అహర్నిశలు కృషి చేసే, బీసీల అభివృద్ధికి పాటుపడే మహా నాయకుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్. పార్టీతోపాటు నియోజకవర్గంలోని ముదిరాజ్ బిడ్డలు సంపూర్ణ మద్దతును జ్ఞానేశ్వర్‌కు ఇస్తున్నారు.
- బోయిని నర్సింహులు, పెద్దేముల్

మా సత్తా చాటుతాం

బీసీ నాయకుడిని గెలిపించి మా సత్తా చాటుతాం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ సామాజక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు. జాతీయ పార్టీల నుంచి పోటీ చేస్తున్న ఇద్దరు నాయకులు ఎంపీలుగా గెలిచి నియోజకవర్గ సమస్యలను పరిష్కారం చేయడంలో విఫలమయ్యారు. **- మేకల వెంకటేశ్‌ముదిరాజ్, ముదిరాజ్ సంఘం నాయకుడు, శంషాబాద్**

జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు

బీసీ వర్గాల ప్రతినిధి జ్ఞానేశ్వర్‌కే మా మద్దతు. 93 కులాల బీసీలను ఏకం చేసిన నాయకుడు బడుగు బలహీన వర్గాల నాయకుడి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి చెందుతుంది. మన ఓట్లు మన నాయకుడికి వేసుకుంటే మంచి మెజార్టీ రావడం ఖాయం. ఎంపీగా జ్ఞానేశ్వర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే బీసీల సమస్యలపై పోరాటం చేస్తారు. **- ఎల్గని ప్రభాకర్‌గౌడ్, గౌడ సంఘం నాయకుడు, శంషాబాద్**

బీసీ నాయకుడికి మద్దతుగా నిలుస్తాం

బీసీలందరం రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థికి మద్దతుగా నిలుస్తాం. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం. బీసీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే బీసీలంటే చిన్నచూపు చూస్తూ తమకు ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకుంటున్నారు.
- గంగాధర్, ఇజ్జత్ నగర్ కాలనీ

బీసీల బలమేంటో నిరూపిస్తాం

చేవెళ్ల గడ్డపై బీసీ అభ్యర్థి పోటీ చేయడం గర్వంగా ఉన్నది. కాంగ్రెస్ పార్టీ బీసీల మద్దతుతోనే అధికారంలోకి వచ్చింది. అప్పటి నుంచి బీసీలను చిన్నచూపు చూస్తున్నది. బీసీ ఓటర్లం దరూ మూకుమ్మడిగా కలిసి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుదాం. చేవెళ్ల అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసానికి భారీ మెజార్టీని అందించి మన సత్తా ఏంటో నిరూపిద్దాం.
- రాజ్‌కుమార్, గుట్టలబేగంపేట్

బీసీల కోసం పని చేసే నాయకున్ని గెలిపియ్యాలి

ఎన్నో ఏండ్లుగా గత పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా చూడటమే తప్ప రాజకీయాల్లో రాణించేందుకు అవకాశాలు కల్పించక బీసీ వర్గాల గతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఈ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించింది. దీన్ని బీసీలు సద్వినియోగం చేసుకొని కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.
- ముద్దం అనంతయ్య, మాజీ స్కూల్ చైర్మన్, బొంపల్లి, దోమ మండలం

పార్టీలకతీతంగా బీసీలంతా ఏకం కావాలి

బీసీలంతా ఏ పార్టీలో ఉన్నా పార్టీలకతీతంగా మన బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి గెలిపించుకోవాలి. 93 బీసీ కులాల అభ్యున్నతికి నిరంతరాయంగా కృషి చేస్తున్న కాసాని గెలుపునకు కృషి చేస్తాం. నేను ఈ పార్టీలో ఉన్న.. నేను ఆ పార్టీలో ఉన్న అనే భావనను వీడి ఈ ఒక్కసారి మన జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసి మనమేంటో నిరూపిద్దాం.
- నిదురం వెంకటయ్యయాదవ్, యువ నాయకుడు, వార్డు మెంబర్, బొంపల్లి

కుర్మ సంఘం మద్దతు కాసానికే..

చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కుర్మ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుంది. కుర్మ సంఘం ఆధ్వర్యంలో కాసాని గెలుపు కోసం కృషి చేస్తాం. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే కుల సంఘాలకు న్యాయం జరుగుతుంది. కుల వృత్తులు, చేతి వృత్తులు కుప్పకూలిన సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ వృత్తులకు జీవం పోశారు. **- కర్రి వెంకటేశ్, కుర్మ సంఘం నాయకుడు, బాలాపూర్ మండలం**

బీసీలు ఐక్యం కావాలి

చేవెళ్ల ఎంపీ ఎన్నిక సంపన్నులు, సామాన్యులకు మధ్య జరుగుతున్న పోటీ. బీసీలు ఒక్కటి కావలసిన సమయం ఇది. చలి చీమలు ఏకమై సర్పాలను చంపినట్టు సామాన్యులు ఏకమై సంపన్నులను కట్టడి చేయాలి. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న వారి నోరు మూతపడాలంటే బీసీలు ఐక్యం కావాలి. **- పి మురళి, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు**

ప్రచార రథంపైనుంచి మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, శంభీపూర్‌రాజు. చిత్రంలో కార్పొరేటర్ నర్సింహయాదవ్

బీఆర్ఎస్ హయాంలోనే సస్యశ్యామలం

ఓల్డ్‌బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ రోడ్ షోలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి

బాలానగర్/దుండిగల్/కేపీహెచ్‌బీ కాలనీ, , మే 1 : మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్లో చేపట్టిన రోడ్ షో కారణంగా ఎక్కడ చూసినా గులాబీ జెండాలు పులకించి పోయాయి. వేలాదిమంది గులాబీ శ్రేణులు గులాబీ కాండువాలు భుజాన వేసుకొని జై కేసీఆర్, జైజై కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజే పాటలతో బీఆర్ఎస్ శ్రేణులు ఆటపాటతో సంబురాలు జరుపుకున్నారు. బుధవారం డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్ షోకు మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, శంబీపూర్ రాజులు హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా ఆడపడుచులు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి బొట్టుపెట్టి హారతిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే విధంగా బోనాలు, ఒగ్గు కళాకారుల నృత్యాలు, కళాకారుల వేషధారణలు చూపరులను మరింత ఆకర్శించాయి. వేలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ముందు నడువగా నేతలు ఎన్నికల ప్రచార రథంలో నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.

రోడ్‌షోలో బోనాలతో మహిళలు

❖ దుండిగల్ : మల్కాజిగిరి ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంట్‌కు పంపుదామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్‌లో ఆయన స్థానిక నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు.

❖ కేపీహెచ్‌బీ కాలనీ: పదేండ్లలో బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి.. పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయ్యాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొటర్ మందడి శ్రీనివాస్‌రావు కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఎస్ఏ, సీబీసీఐడి కాలనీ, భగత్‌సింగ్ కాలనీ ఫేజ్-2, డైమండ్ ఎస్టేట్స్, మెడోల్యాండ్ అపార్ట్‌మెంట్‌లలో ఇంటింటికి తిరుగుతూ.. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనగాం సురేశ్‌రెడ్డి, రాజేశ్‌రాయ్, సాయిబాబా చౌదరి తదితరులు ఉన్నారు.

❖ కూకట్‌పల్లిలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటేయ్యాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ కోరారు. బుధవారం డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి గ్రామం, రామాలయం విలేజ్, రామయ్యనగర్ కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారం అయ్యాయని, రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మారాయన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే.. ఎన్నికలలో ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

సారు కావాలంటే... కారును గెలిపిద్దాం..

ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కొండాపూర్/మియాపూర్/మాదాపూర్, మే 1: సారు కావాలంటే.. కారును గెలిపించుకోవాల్సిందేనని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బుధవారం ఆయన చందానగర్ డివిజన్ పరిధిలో స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమలుకు నోచుకోని హామీలతో కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజలు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని, సారు కావాలంటే.. కారును గెలిపించుకోవాల్సిందేనన్నారు. కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

❖ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

❖ చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపుకోసం మియాపూర్ డివిజన్‌లో బల్లియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

❖ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదేశాల మేరకు కాసానికి మద్దతుగా హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ 5 ఫేజ్‌లో ఇంటింటికి తిరుగుతూ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కరపత్రాలు అందజేశారు.

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి

విద్యార్థులకు అభినందనలు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 1 : రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీలో సత్తాచాటిన విద్యార్థులను కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ అభినందించారు. బుధవారం సాంస్కృతిక రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం చేతులమీదుగా రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో మైక్రోబయాలజీ విభాగంలో తృతీయ స్థానంలో నిలిచిన కూకట్‌పల్లి కళాశాల విద్యార్థులు రూ.12వేల నగదును, జ్ఞాపికను, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీ ల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్‌తో పాటుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ భవాని, మైక్రోబయాలజీ అధ్యాపకులు రాంచందర్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఘనంగా శ్రీలక్ష్మీ ప్రత్యంగిరాదేవి ద్వితీయ వార్షికోత్సవం

త్రిశక్తి పీఠం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

దుండిగల్, మే 1:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని ఐశ్వర్యాంభికా తపోవనం(త్రిశక్తి పీఠం) శ్రీలక్ష్మీ ప్రత్యంగిరాదేవి అమ్మవారి(శ్రీ వాసు దేవానంద స్వామి, శ్రీశక్త్యానందగిరి స్వామి)ని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ఆగంరాజు, బాలాజీ నాయక్, రవికిరణ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవం

దుండిగల్, మే 1 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 7వ డివిజన్‌ల పరిధి, శ్రీనివాస్‌నగర్ కాలనీలోని శ్రీభూనీలా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవాన్ని ద్వితీయ వార్షికోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్, 26వ డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, బొరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ ఎం.బాలరెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ పాటు మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ శ్రేణులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలి

మియాపూర్, మే 1 : ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికలకు గాను శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనున్న పీవో, ఏపీవోలకు రెండురోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రిషి యూబీఆర్ మహిళా కళాశాలలో ప్రారంభమైంది. నియోజకవర్గ పరిధిలోని 633 పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న 1392 పీవో, ఏపీవోలకు ఈ శిక్షణను ఇస్తున్నారు. కాగా, తొలిరోజు 700 మంది శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.కంట్రోల్ ప్యానల్ యూనిట్, ఈవీఎంలతో వారికి ఓటింగ్ ప్రక్రియపై ఆర్‌పీలు శిక్షణ అందించారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్‌కుమార్ కటారియా, ఏఆర్‌వో స్నేహ శబరీష్, మరో అధికారిణి ప్రతిమా సింగ్‌లతో కలిసి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఏర్పాట్లు, వసతుల పరంగా సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పరిశీలకులు కటారియా మాట్లాడుతూ..పోలింగ్ నిర్వహణ ప్రక్రియపై శిక్షణ ద్వారా అవగాహన పొంది, పోలింగ్ బూత్‌ల్లో విధులు సమర్థంగా నిర్వహించాలన్నారు. మ్యాన్‌పవర్ అండ్ ట్రైనింగ్ నోడల్ అధికారి, డీసీ వంశీకృష్ణ, ఉషారాణి, విజయ్‌కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీగా మద్యం స్వాధీనం

కుత్బుల్లాపూర్, మే 1 : అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుబడింది. పేట్‌బషీరాబాద్ పోలీసుల వివరాల ప్రకారం.. ఎన్నికల నేపథ్యంలో ఎస్‌పీజీ గ్రాండ్‌హోటల్ సమీపం హైటెన్షన్‌లైన్ రోడ్డులో బుధవారం పోలీసులు వాహన తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో బొలెరో వాహనంలో తరలిస్తున్న రూ.16లక్షల విలువైన 1916 లీటర్ల మద్యం పట్టుబడింది. ఇద్దరు నిందితులు అర్జున్, దాస్‌లను అదుపులోకి తీసుకున్నారు. మద్యం, వాహన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

కార్మికులకు అండగా బీఆర్ఎస్

కేపీహెచ్‌బీ కాలనీలో మేడే ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, కార్మికులు



జీడిమెట్లలోని ఓ పరిశ్రమ ఆవరణలో మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

జీడిమెట్ల పారిశ్రామికవాడలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కార్మిక నాయకుడు చింతల నాగరాజు

- పాల్గొన్న ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద్, మాధవరం, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కార్మిక సంఘాల నేతలు, కార్పొరేటర్లు
- ఘనంగా మేడే వేడుకలు

దుండిగల్/మియాపూర్/అల్లాపూర్/జీడిమెట్ల/కేపీహెచ్‌బీ కాలనీ, మే 1: మేడే ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది కార్మికలోకం జరుపుకునే ఈ ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, కార్మిక నేతలు, కార్మికులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లోని గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లతో పాటు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీల పరిధిలోని పలుప్రాంతాలతో పాటు జీడిమెట్ల,గాంధీనగర్, గాగిల్లాపూర్ తదితర పారిశ్రామిక వాడల్లో కార్మిక యూనియన్ జెండాలను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు.

❖ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,ప్రగతినగర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు పాల్గొని బీఆర్ఎస్‌కేవీ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

❖ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన మేడే వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్ పాల్గొని బీఆర్ఎస్‌కేవీ యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించారు.

❖ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి,ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రావు వేడుకల్లో పాల్గొని కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

❖ జీడిమెట్ల, గాంధీనగర్,గాగిల్లాపూర్‌లోని పలు పరిశ్రమల ఆవరణల్లో జరిగిన మేడే వేడుకల్లో కార్మిక నాయకుడు చింతలనాగరాజు పాల్గొని పతాకావిష్కరణ చేశారు.

❖ మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటూ చేయూతనందించి